# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## అగ్రిసెట్ - 2016

## వ్యవసాయం

**A**

(సమాధానాలు అండర్‌లైన్ చేయబడినవి)

1. సేద్య విధానాల ద్వారా మార్పు చెందని నేల భౌతిక లక్షణం. ( )
   ఎ) నేల నిర్మాణం　**బి) నేల కూర్పు**　సి)స్థూల సాంద్రత　డి) అణుసాంద్రత
2. నైట్రోజినేజ్ ఎంజైమ్‌లో అంతర్భాగంగా వుండి మొక్కల్లో నత్రజని స్థిరీకరణకు తోడ్పడే మూలకం ( )
   ఎ) మాంగనీసు　బి) రాగి　సి) బోరాన్　**డి) మాలిబ్డినం**
3. పోటాషియం నైట్రేట్‌లో నత్రజని శాతం. ( )
   ఎ) 39　బి) 20　**సి) 14**　డి) 21
4. 1 : 1 రకపు బంక నేలలకు ఉదాహరణ ( )
   ఎ) మాంట్ మొరిల్లోనైట్　బి) వర్మిక్యులైట్　**సి) కెయోలినైట్**　డి) క్లోరైట్
5. ఈక్విటి (లేదా) మిగులు సూత్రం ( )
   **ఎ) మొత్తం ఆస్తులు - మొత్తం అప్పులు**　బి) మొత్తం ఆదాయం - మొత్తం వ్యయం/ఖర్చులు
   సి) 'ఎ' మరియు 'బి'　డి) ఉపాంత రాబడి - ఉపాంత వ్యయం
6. నిమ్మలో లేత చిగురు వచ్చే సమయంలో ........ పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ( )
   ఎ) ఆకుతినే పురుగు　**బి) ఆకు తొలిచే పురుగు**　సి) తేయాకు దోమ　డి) పైవన్నీ
7. దానిమ్మలో ఈ పురుగు ఆశించిన కాయల మీద గరుకు మచ్చలు ఏర్పడును. ( )
   ఎ) పేనుబంక　బి) పిండి పురుగు　**సి) తామర పురుగు**　డి) సీతాకోక చిలుక
8. ఆముదంలో పగటి ఉష్ణోగ్రతలు $32^{0}$ సెం.గ్రే. కన్నా తక్కువగా ఉంటే ఏ పుష్పాలు ఏర్పడతాయి. ( )
   **ఎ) ఆడ**　బి) మగ　సి) ఆడ మరియు మగ　డి) పైవేవీ కావు
9. ఇండియన్ జిన్సింగ్ అనగా ( )
   ఎ) కలబంద　బి) నేలవేము　సి) సునాముఖి　**డి) అశ్వగంధ**
10. ఈ చెట్టు యొక్క ఎండిన పువ్వులు, ఆకులు, మొక్కలను ఎరువుగా ఉపయోగించవచ్చు. ( )
    **ఎ) కానుగ**　బి) జట్రోఫా　సి) వెదురు　డి) టేకు
11. రూసా ఆయిల్ ఈ సుగంధ తైల మొక్కనుండి వచ్చును. ( )
    ఎ) తులసి　**బి) పామా రోజా**　సి) ధవనము　డి) నిమ్మగడ్డి
12. జీవ సంబంధ సమస్యలను మరియు జీనోమ్ డేటా సేకరణ అధ్యయనం చేసే శాస్త్రం ( )
    ఎ) జీనోమిక్స్　బి) ప్రొటియో మిక్స్　**సి) బయో ఇన్‌ఫార్‌మాటిక్స్**　డి) ఏదీ కాదు
13. రెండు చదరపు మీటర్ల అడ్డుకోత వైశాల్యము కలిగిన ఒక కాలువయందు నీటి ప్రవాహం 10 క్యూబిక్ మీటర్లు/సెకను అయిన కాలువ యొక్క నీటి ప్రవాహ వేగము ఎంత? ( )
    ఎ) 20 మీ./సెకను　బి) 10 మీ./ సెకను　**సి) 5 మీ/సెకను**　డి) 2 మీ/ సెకను
14. కసివింద మొక్క యొక్క వేర్లనుండి వచ్చే ............పదార్థం వలన పార్థీనియం కలుపు ఉధృతి తగ్గించవచ్చు. ( )
    **ఎ) కొలైన్స్**　బి) ఆక్సలేట్స్　సి) ఆక్సాలిక్ ఆమ్లము　డి) ఆస్ట్రోజీన్స్
15. ఈ కలుపు మొక్కలనుండి సువాసన వస్తువులను తీయవచ్చు. ( )
    ఎ) టైపా　**బి) చికోరం**　సి) బిళ్ళగన్నేరు　డి) ఆర్జిమోన్
16. పేలాల మొక్కజొన్న గింజల్లో .......... శాతం తేమ ఉన్నప్పుడు కండెలను కోయాలి ( )
    ఎ) 10-15　బి) 20-25　**సి) 30-35**　డి) 40-45
17. సోయా చిక్కుడు మరియు కంది అంతర పంటల నిష్పత్తి. ( )
    **ఎ) 2 : 1**　బి) 1 : 2　సి) 7 : 1　డి) 5 : 1

18. వరి మాగాణిలో గట్లమీద పెంచడానికి అనువైన కంది రకం........... ( )

ఎ) పల్నాడు <u>బి) మారుతి</u> సి) లక్ష్మి డి) ఆశ

19. మిశ్రమ పంటగా సాగు చేయడానికి అనువైన గడ్డి. ( )

<u>ఎ) స్టైలో</u> బి) గినీ సి) బర్సీమ్ డి) నేపియర్

20. ధనియ విత్తన మోతాదు ఎకరాకు....... కిలోలు. ( )

ఎ) 3 బి) 4 సి) 5 <u>డి) 6</u>

21. ఆండ్రోకోనియా పొలుసులు ఏ కీటకాల రెక్కలపై ఉండును. ( )

<u>ఎ) మగ సీతాకోక చిలుకలు</u> బి) ఆడ సీతాకోక చిలుకలు

సి) మగ మరియు ఆడ సీతాకోక చిలుకలు డి) మగ మరియు ఆడ మాద్స్

22. మసాల వంటకాలకు మరియు తెలంగాణ ప్రాంతానికి అనువైన 'వంగ' రకం ( )

ఎ) గులాబి <u>బి) శ్యామల</u> సి) భాగ్యమతి డి) పైవన్నీ

23. జీరో టిల్లేజి మొక్కజొన్న సాగు రైతులకు లాభదాయకం. దీనికి కారణం ....

అ) దున్నే ఖర్చు ఆదా అవుతుంది ఆ) కలుపు తక్కువ

ఇ) సరైన సమయంలో విత్తనం వేసుకోవచ్చు ఈ) దిగుబడి ఎక్కువ ( )

ఎ) 'అ', 'ఆ' సరియైనది బి) 'ఆ', 'ఇ' సరియైనది <u>సి) 'అ', 'ఇ' సరియైనది</u> డి) అన్నీ సరియైనవే

24. జీలుగ పచ్చిరొట్ట పైరులో ఎంత శాతం నత్రజని ఉంటుంది. ( )

ఎ) 0.52 <u>బి) 0.62</u> సి) 0.42 డి) 0.72

25. జిప్సం ఎరువును వేరుశనగకు వేయటం వలన ఉపయోగం...........

అ) తాలు కాయ ఏర్పడదు ఆ) ఎక్కువ పూత వస్తుంది

ఇ) గింజలో అధిక నూనె శాతం ఉంటుంది ఈ) శాఖీయ పెరుగుదల బాగా వుంటుంది ( )

ఎ) అన్నీ సరియైనవే బి) 'అ' 'ఆ' సరియైనది <u>సి) 'అ' 'ఇ' సరియైనది</u> డి) 'అ''ఈ' సరియైనది

26. గాలి నిరోధక వృక్షాలకు మరియు మొదటి పండ్ల చెట్ల వరుసల మధ్య ఉండవలసిన కనీస దూరం ( )

<u>ఎ) 30-40 అడుగులు</u> బి) 15-20 అడగులు సి) 25-28 అడుగులు డి) 45-50 అడుగులు

27. చతురస్రపు పద్ధతిలో మొక్కల సాంద్రత హెక్టారుకు 100 మొక్కలు ఉంటే, ముక్కోణం లేదా షడ్భుజ పద్ధతిలో ఉండే మొక్కల సాంద్రత........... ( )

ఎ) 100 బి) 130 సి) 200 <u>డి) 115</u>

28. గాలి మరలు పనిచేయుటకు గాలి వేగము గంటకు ఎంత ఉండవలెను. ( )

ఎ) 6 నుండి 7 కి.మీ. <u>బి) 8 - 10 కి.మీ.</u> సి) 12-14 కి.మీ. డి) 15-16 కి.మీ.

29. చొప్ప వెడల్పు 30 సెం.మీ., చొప్ప మందము 10 సెం.మీ., చొప్ప తునక పొడవు 1.0 సెం.మీ., కత్తుల సంఖ్య 3, యంత్ర వేగము 700 చుట్లు నిమిషమునకు, స్థిర సంఖ్య $20 \times 10^{-6}$ అయిన చొప్ప నరకు యంత్రము యొక్క సామర్థ్యము ఎంత? ( )

ఎ) 16.2 టన్నులు/గంటకు బి) 21 టన్నులు/గంటకు

<u>సి) 12.6 టన్నులు/గంటకు</u> డి) 14.6 టన్నులు/గంటకు

30. మైనపు గ్రంధులు కలిగిన కీటకాలు ( )

ఎ) డిస్‌డెర్కర్ సింగులేటర్ బి) దీపపు పురుగులు

సి) పేనుబంక <u>డి) 'బి' మరియు 'సి'</u>

31. గ్రామస్తులలోని భావాలలో విషయ నిష్టత (ఆబ్జెక్టివిటీ) అభివృద్ధి పరచుట అనేది ........... బోధనా పద్ధతిలో గమనిస్తాం. ( )

ఎ) వైయుక్తిక పద్ధతి <u>బి) సాముదాయిక పద్ధతి</u>

సి) సామూహిక పద్ధతులు డి) నిరూపణ ప్రయోగాలు

32. పిల్లలకు పెద్దలకు విద్యను అందించే విద్యావిధానం 'నయాతాలిమ్'ను ఈ క్రింది అభివృద్ధి పథకం ద్వారా ప్రవేశ పెట్టారు. ( )

ఎ) గుర్గాం బి) శ్రీనికేతన్ సి) మార్తాండం డి) సేవాగ్రామ్

33. మామిడిలో 'బనేషాన్' అను రకంలో సంపూర్ణ పువ్వులు ఏర్పడే శాతం. ( )

ఎ) 3 బి) 10 సి) 16 డి) 80

34. మొక్కజొన్నను వరుసల మధ్య 60 సెం.మీ.దూరం, వరుసలలో మొక్కల మధ్య 20 సెం.మీ. దూరంలో విత్తినట్లయితే హెక్టారుకు ............ మొక్కలు ఉంటాయి. ( )

ఎ) 63333 బి) 73333 సి) 93333 డి) 83333

35. నైఋతి ఋతుపవనాల వలన ఉత్తర, దక్షిణ అక్షాంశాల వద్ద ఏర్పడే అధిక పీడన ప్రాంతాలు. ( )

ఎ) హార్స్ లాటిట్యూడ్ బి) డోల్ డ్రమ్స్ సి) షాడో ఏరియాస్ డి) ఏదీ కాదు

36. సాధారణంగా పప్పు దినుసు పంటలలో విత్తనం విత్తడానికి ముందు వాడే కలుపు మందు. ( )

ఎ) ఫ్లుక్లోరలిన్ బి) పెండిమిథాలిన్ సి) 2,4–డి డి) అట్రజిన్

37. జనన రంధ్రం చుట్టూ ఉండే ఫలకాలను ఏమంటారు? ( )

ఎ) వాయు శాఖలు బి) గొనాపోఫైసిస్ సి) వాయు వాంగ్టా డి) ఏదీ కాదు

38. నల్లచౌడు నేలల యొక్క వినిమయ సోడియం శాతం. ( )

ఎ) $<$ 15 బి) $>$15 సి) 15 డి) ఏదీ కాదు

39. ఈ క్రింది వాటిలో సరైనది. ( )

ఎ) శ్రీనికేతన్ ప్రాజెక్టు – 1921 – పశ్చిమ బెంగాల్

బి) సేవాగ్రాం ప్రయత్నాలు – 1921 – అల్బర్ట్‌మేయర్

సి) ఫిర్కా ప్రాజెక్టు – 1946 – టంగుటూరి ప్రకాశం పంతులు

డి) ఎటావా ప్రాజెక్టు – 1948 – రవీంద్రనాథ్ ఠాగూర్

40. నాయకులను 4 రకాలుగా విభజించిన శాస్త్రవేత్త ఎవరు? ( )

ఎ) రోజర్స్ బి) లీగన్స్ సి) ఎడ్గర్‌డేల్ డి) వైటీ

41. తీగజాతి కూరగాయలలో ఆడ పూలు ఎక్కువగా రావడానికి ఉపయోగించే హార్మోను. ( )

ఎ) 2, 4–డి బి) ఎన్ఎఎ సి) అధిక గాఢత కల్గిన జిబ్బరెల్లిన్స్ డి) ఎథిరిల్

42. అరటిలో తెగులు సోకిన మొక్కలలో కాండము పొడవునా పగుళ్ళు ఏ తెగులు వలన ఏర్పడును? ( )

ఎ) సిగటోక ఆకుమచ్చ తెగులు బి) గుబురు తెగులు

సి) పనామా వడలు తెగులు డి) మోకో తెగులు

43. ద్రాక్షలో పక్షికన్ను తెగులు ఏ శిలీంద్రము వలన కలుగుతుంది? ( )

ఎ) అన్సినులా నికేటర్ బి) ఎరిసినో ఎంపిలిన

సి) ప్లాసమపరా వీటికోలా డి) అల్టనేర్నియా గాసిపిన

44. శిలీంద్ర నాశినులు శిలీంద్రముపై పనిచేయు .........విధానాన్ని అనుసరించి క్రింద పేర్కొన్న వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి. ( )

ఎ) సంరక్షణ శిలీంద్ర నాశినులు రోగము కలుగజేసిన తరువాత ఉపయోగిస్తారు.

బి) నిర్మూలక శిలీంద్ర నాశినులు నిద్రావస్థలో పెరుగుతున్న శిలీంద్రాలను నాశనం చేస్తాయి.

సి) సర్వాంగణ శిలీంద్ర నాశినులు విత్తనశుద్ధికి మాత్రమే ఉపయోగిస్తారు.

డి) నిర్మూలక శిలీంద్ర నాశినులు అన్ని రకాల తెగుళ్ళను అరికట్టగలవు.

45. వాసనను బట్టి పండ్ల పరిపక్వతను ఈ క్రింది ........... ఫలములో నిర్ధారిస్తారు. ( )

ఎ) అరటి బి) మామిడి సి) నిమ్మ డి) పనస

46. వ్యాపారపరంగా జీడి మామిడిని ఈ పద్ధతిలో ప్రవర్ధనం చేస్తారు. ( )

ఎ) గాలి అంట్లు బి) సాఫ్ట్ వుడ్ గ్రాఫ్టింగ్ సి) కొమ్మ కత్తిరింపులు డి) విత్తడం

47. సత్యప్రమాణ విత్తనమునకు ఇచ్చే విత్తన చీటీ రంగు ( )

ఎ) తెలుపు బి) బంగారు పసుపు సి) ఒపెల్ గ్రీన్ డి) నీలము

48. ప్రొద్దుతిరుగుడు పంటలో స్వచ్ఛమైన విత్తనాన్ని పొందాలంటే ........... మీ. వేర్పాటు దూరాన్ని పాటించాలి. ( )

ఎ) 200–400 మీ. బి) 600–1000 మీ. సి) 1100–1300 మీ. డి) 100–300 మీ.

49. క్రింది వాటిలో అంధ్వంద్య నిర్మాణాలు ( )

ఎ) ఓష్టం, హనువులు, మొదటి జత జంబికలు మరియు అధరం

బి) ఓష్టం, హనువులు, మొదటిజత జంబికలు మరియు రెండవ జత జంబికలు

సి) ఓష్టం మరియు అధరం మాత్రమే

డి) ఓష్టం, హనువులు మరియు అధరం మాత్రమే

50. క్షార నేలల పునరుద్ధరణకు ..................వాడుతారు. ( )

ఎ) కాల్షియం కార్బోనేట్ బి) జిప్సం సి) పచ్చిరొట్ట ఎరువులు డి) 'బి' మరియు 'సి'

51. ఒక హెక్టారు వరిలో సిఫారసు చేసిన నత్రజని మోతాదు 120 కిలోలు. దీనికి కావలసిన యూరియా మోతాదు సుమారు........... కిలోలు. ( )

ఎ) 120 బి) 260 సి) 180 డి) 90

52. మామిడి చెట్టు కాండం చుట్టూ జిగట పదార్థం పూయుట ద్వారా ఈ క్రింది పురుగును ఆశించకుండా అరికట్టవచ్చు( )

ఎ) ఎర్రనల్లి బి) పిండినల్లి సి) పొలుసు పురుగు డి) పచ్చదోమ

53. క్రిందివాటిలో సరియైన వ్యాఖ్యను గుర్తించుము. ( )

ఎ) 1905 – చీడపీడల చట్టం బి) 1914 – క్వారంటైన్ చట్టం

సి) 1968 – పురుగు మందు చట్టం డి) 1968– మద్రాసు వ్యవసాయ చీడపీడల చట్టం

54. క్రిందివాటిలో పట్టు పురుగుల సెక్స్ ఫెరమోన్‌లో ఉండే రసాయనం ( )

ఎ) ట్రాన్స్ – 10 – సిస్ – 10 డెకా డైఈనాల్ బి) సిస్–10 – ట్రాన్స్ – 12 డైకా డైఈనాల్

సి) ట్రాన్స్ – 10 – సిస్ – 12 డెకాడైఈనాల్ డి) సిస్–10 – సిస్–12 డెకాడైఈనాల్

55. ఫినాయిల్ పైరాజోల్స్ నాడీ వ్యవస్థలోని ఏ అయాన్ చానెలపై ప్రభావం చూపుతాయి. ( )

ఎ) క్లోరైడ్ మాత్రమే బి) సోడియం మరియు అసిటిలిన్ కోలిన్ ఎస్టరేజ్

సి) సోడియం మరియు క్లోరైడ్ డి) క్లోరైడ్ మరియు అసిలైలిన్ కోలిన్ ఎస్టరేజ్

56. సిల్వర్ ఫిష్‌లో హనువులు ఎన్ని స్థానాలలో అతికించబడి ఉండును. ( )

ఎ) 1 బి) 2 సి) 3 డి) ఏదీ కాదు

57. ఈ క్రిందివాటిలో ఏది సరైనది.

అ) సైఫన్ క్యులేటా క్రమములో కోశస్థ దశ ఉండును.

ఆ) స్టైప్‌సిప్‌టెరా క్రమంలో రూప విక్రియ సంపూర్ణం. ( )

ఎ) 'అ' మాత్రమే బి) 'ఆ' మాత్రమే సి) 'అ' మరియు 'ఆ' డి) రెండూ సరైనవి కావు

58. చర అనుపాత సూత్రమును అనుసరించి ఉత్పత్తి ఫలంలోని ఏ దశలో గరిష్ట లాభాలు వస్తాయి. ( )

ఎ) మొదటి దశ బి) రెండవ దశ సి) మూడవ దశ డి) అన్ని దశలలో

59. స్వల్పకాలిక ఋణాల కాలపరిమితి. ( )

ఎ) 6–18 నెలలు బి)2–5 సంవత్సరాలు

సి) 5–20 సంవత్సరాలు డి) 20 సంవత్సరాలకన్నా ఎక్కువ

60 Antonym of Goregeous is .......... ( )

ఎ) Fashionable బి) Desperate సి) Plain డి) Attractive

61. అన్ని ఉత్పాదకాలను స్థిరంగా వుంచి ఒకే ఒక చూలక ఉత్పాదకం మార్పు ద్వారా ఉత్పాదితంలో జరిగే మార్పులను నిర్దేశించే సూత్రాన్ని.......... అంటారు. ( )

ఎ) స్థిర అనుపాత సూత్రం బి) చర అనుపాత సూత్రం

సి) ప్రతిఫల సూత్రం డి) సహకార సూత్రం

62. 'ఆల్ ఇండియా రూరల్ క్రెడిట్ సర్వే కమిటీ'ని ఎవరి యొక్క సారథ్యంలో ఏర్పాటు చేసారు. ( )

ఎ) బి. వెంకటప్పయ్య   బి) ఎ.డి. గోర్వాలా   సి) డి.ఆర్. గాడ్గిల్   డి) వి.యల్. మెహతా

63. బోధించేవారికి అభ్యసించే వారికి మధ్య మంచి అభ్యాసనా పరిస్థితులను ఏర్పరచి భావ వ్యక్తీకరరణకు తోడ్పడే పద్ధతులను .......... అంటారు. ( )

ఎ) విస్తరణ బోధనా పద్ధతులు   బి) సాధారణ పద్ధతులు

సి) ప్రదర్శన పద్ధతులు   డి) సామాజిక పద్ధతులు

64. పశువుల మేత నిల్వయుంచు కందకము యొక్క పొడవు 10 మీ., వెడల్పు 5 మీ., లోతు 5 మీ. ఉండిన దానిలో ఎన్ని టన్నుల చొప్ప నిల్వ ఉంచవచ్చును? (చొప్ప ఘనపరిమాణము 800 కిలోలు/ఘ.మీ.) ( )

ఎ) 200   బి) 0.3125   సి) 3.2   డి) 200000

65. ఆల్ క్రాప్ త్రెషర్‌ను ఉపయోగించినపుడు గింజలు విరిగిపోవుట జరిగినచో తీసుకోవలసిన జాగ్రత్త ( )

ఎ) సిలిండరు వేగము పెంచాలి   బి) క్లియరెన్స్ తగ్గించాలి

సి) త్రెషరు ఉపయోగించకూడదు   డి) సిలిండరు వేగము తగ్గించాలి

66. విత్తన రాశి ప్రమాణం 500 కిలోల వరకు ఉంటే ఎన్ని నమూనాలను సేకరించాలి? ( )

ఎ) 6   బి) 10   సి) 5   డి) 12

67. ఒక బయలు జలమార్గం యొక్క అడుగు భాగం వెడల్పు 50 సెం.మీ. మరియు కాల్వ లోతు 40 సెం.మీ., కాల్వ ప్రక్కవాలు 1 : 1 అయిన ఆ కాలువ యొక్క తడిసిన పరిధిని కనుగొనుము. ( )

ఎ) 163.2 మీ.   బి) 174.6 మీ.   సి) 182.3 మీ.   డి) 150.2 మీ.

68. ఎంత మోతాదులోని బొగ్గుపులుసు వాయువు ($CO_2$) పంటలకు అనువుగా ఉండును. ( )

ఎ) 1000 నుండి 1200 పిపిఎం   బి) 800 నుండి 900 పిపిఎం

సి) 345 నుండి 545 పిపిఎం   డి) 200 నుండి 300 పిపిఎం

69. రబ్బరు రోలరు షెల్లరుకు సంబంధించి క్రిందివాటిలో సరియైనది ఏది? ( )

ఎ) రెండు రోలర్లు వ్యతిరేక దిశలో మరియు సమాన వేగంతో తిరుగును.

బి) రెండు రోలర్లు ఒకేదిశలో మరియు సమాన వేగంతో తిరుగును.

సి) రెండు రోలర్లు వ్యతిరేక దిశలో మరియు వివిధ వేగంతో తిరుగును

డి) రెండు రోలర్లు ఒకేదిశలో మరియు వివిధ వేగంతో తిరుగును

70. 30 మీ.ల చెయిన్‌తో ఒక రహదారిని కొలిచినపుడు దాని పొడవు 730.5 మీ. ఉండినది. కాని చెయిన్ 5 సెం.మీ. ఎక్కువ పొడవు ఉన్నచో ఆ రహదారి అసలు పొడవు ఎంత? ( )

ఎ) 729.3 మీ.   బి) 731.7 మీ.   సి) 735.5 మీ.   డి) 728.3 మీ.

71. ఇన్‌వారు టేపు ఏ లోహపు మిశ్రమములతో చేయబడును? ( )

ఎ) స్టీలు మరియు రాగి   బి) ఇనుము మరియు రాగి

సి) రాగి మరియు సిల్వర్   డి) ఇనుము మరియు సిల్వర్

72. వృత్తాకార బేరింగు $110^0$ 45' అయిన పాదము పద్ధతిలో దాని బేరింగు ఎంత? ( )

ఎ) ఎన్ $110^0$ 45' ఇ   బి) యస్ $110^0$ 45' ఇ   సి) యస్ $20^0$ 45' ఇ   డి) యస్ $69^0$ 15' ఇ

73. తేమ శాతము 100% ఉండి గ్రీన్ హౌస్‌నందు ఉపయోగించుటకు వీలు పడని పరికరము. ( )

ఎ) ఫ్యాన్ & ప్యాడ్ సిస్టమ్   బి) వెంటిలేటర్

సి) యూనిట్ హీటర్   డి) కన్వెక్షన్ ట్యూబ్ కూలింగ్ సిస్టమ్

74. ఈ క్రిందివానిలో మొగల్ గార్డెన్స్ యొక్క ముఖ్య లక్షణము. ( )

ఎ) గోడలు మరియు ద్వారం   బి) వంకర మార్గాలు

సి) కృత్రిమ జలపాతం   డి) ప్రైవస్నీ

75. రేబింగు అనే పదము ........... పంటకు చెందినది. ( )

ఎ) వేరుశనగ   బి) చెఱకు   సి) ధనియాలు   డి) పొగాకు

76. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్ రీసెర్చ్ నెలకొల్పబడిన ప్రదేశం. ( )

ఎ) వెంకటరామన్న గూడెం బి) అశ్వారావు పేట

సి) హైద్రాబాద్ డి) గుంటూరు

77. ఒక జత మాత్రమే స్పర్శశృంగములు గల ప్రాణులు ఏ ఉప వర్గానికి చెందుతాయి. ( )

ఎ) ట్రైలో బేటా బి) ఇన్‌సెక్టా సి) కెలిసెరె డి) మాండిబులేటా

78. అలంకరణ తోటలో పెంచడానికి అనువైన 'చెట్టు' ( )

ఎ) ఆకాలిఫా బి) స్పాథోడియం కంపాన్యులేటం సి) క్విస్‌క్వాలిస్ డి) సెలోషియా

79. శిలీంధ్రాలలో ఆహారం ఏ రూపంలో నిల్వ ఉంటుంది? ( )

ఎ) ఆమ్లాలు బి) ఎంజైములు సి) గ్లైకోజెన్ డి) విటమిన్‌లు

80. మొట్టమొదటి సహకార ఋణ సంస్థల చట్టం ........... సంవత్సరంలో ఏర్పడింది. ( )

ఎ) 1901 బి) 1904 సి) 1912 డి) 1918

81. ఈ క్రింది పరిస్థితి ఏర్పడినప్పుడు ఒక సంస్థ గరిష్ఠ లాభార్జన చేస్తుంది. ( )

ఎ) ఉపాంత రాబడి = ఉపాంత వ్యయం బి) ఉపాంత రాబడి > ఉపాంత వ్యయం

సి) ఉపాంత రాబడి < ఉపాంత వ్యయం డి) మొత్తం వ్యయం = మొత్తం రాబడి

82. రెగ్యులేటెడ్ మార్కెట్లయందు సాధారణంగా పాటించు క్రయ విక్రయ పద్ధతి ( )

ఎ) టెండర్ పద్ధతి బి) వేలం పద్ధతి సి) మోర్గమ్ పద్ధతి డి) పై పద్ధతులన్నీ

83. 'ఎపినాస్టి' అను లక్షణం ఏ తెగుళ్ళలో ఎక్కువగా కనబడుతుంది? ( )

ఎ) వేరుకుళ్ళు తెగులు బి) వడలు తెగులు సి) బూడిద తెగులు డి) నానుడి తెగులు

84. నిమ్మలో 'ఫ్రైంటింగ్' ఏ లోపం వలన కలుగుతుంది? ( )

ఎ) ఇనుము బి) జింక్ సి) కాపర్ డి) మెగ్నీషియం

85. ఈ క్రింది వాటిలో గాఢ సేంద్రియ ఎరువు కానిది. ( )

ఎ) ఎముకల పొడి బి) రక్తాహారము సి) కోళ్ళ ఎరువు డి) వేరుశనగ పిండి/చెక్క

86. ఆమ్ల భూముల సవరణకు అనువైన భాస్వరపు ఎరువు. ( )

ఎ) సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ బి) ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్

సి) బేసిక్ స్లాగ్ డి) డి.ఎ.పి.

87 సంకర మొక్కను (Tt) జనక తరంను పోలిన అంతర్గత లక్షణం (tt) స్వచ్ఛంగా గల మొక్కలో జరిపే సంకరణమును ............ అంటారు ( )

ఎ) పశ్చ సంకరణం బి) పరీక్షా సంకరణం సి) అంతర్గత సంకరణం డి) బహిర్గత సంకరణం

88. ఈ సంవత్సరం విడుదలైన పిజెటిఎస్ఎయు వరి రకంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న రకం ( )

ఎ) బతుకమ్మ బి) తెలంగాణ సొన సి) కూనారం సన్నాలు డి) ప్రాణహిత

89. ఈ క్రింది దేనిలో ముఖభాగాల అక్షం మరియు ఉర భాగంలోని కాళ్ళు ఒకే అక్షంలో కనిపించును. ( )

ఎ) హైపోగ్నాతస్ బి) ప్రోగ్నాతస్ సి) ఒపిథోగ్నాతస్ డి) పైవన్నీ

90. విస్తరణ విద్యా ప్రయత్నం ద్వారా మనం కోరుకున్న ప్రవర్తనా మార్పులు ఏమేరకు జరిగాయో లేదా జరుగుచున్నాయో తెలుసుకునే ప్రక్రియను ........... అంటారు. ( )

ఎ) అధికారిక మూల్యాంకనము బి) విస్తరణ మూల్యాంకనము

బి) మూల్యాంకన స్థాయి డి) అనధికారిక మూల్యాంకనము

91. యూరియాలో బైయూరేట్ ........ % కంటే మించరాదు. ( )

ఎ) 1 బి) 1.5 సి) 2 డి) 2.5

92. ఈ క్రింది సేంద్రియ పదార్థములలో C : N నిష్పత్తి చాల ఎక్కువగా వుంటుంది. ( )

ఎ) ధాన్యపు పంటల అవశేషాలు బి) అటవీ వ్యర్థాలు

సి) పప్పు జాతి మొక్కల అవశేషాలు డి) జంతు విసర్జనలు

93. సాధారణ నేలల్లో స్థూల సాంద్రత ..........గా వుంటుంది. ( )

ఎ) 1.35 బి) 2.6 సి) 3.85 డి) 0.85

94. ఇనుప ధాతువు లోప నివారణకు అన్నభేదితోపాటు దీనిని కలిపి పిచికారి చేయాలి. ( )

ఎ) బోరిక్ ఆమ్లం బి) జింక్ సల్ఫేట్ సి) నిమ్మ ఉప్పు డి) మెగ్నిషియం సల్ఫేట్

95. స్థూల ఘనపరిమాణం 90 ఘన సెం.మీ. గల నేల నుండి సేకరించిన మట్టి బరువు 200 గ్రా. ఈ మట్టిని వేడిచేయగా 20 గ్రా. బరువు తగ్గింది. అప్పుడు నేల యొక్క స్థూల సాంద్రత ఎంత? ( )

ఎ) 4 గ్రా/ ఘ. సెం. మీ. బి) 2 గ్రా./ఘ. సెం. మీ. సి) 40 గ్రా./ఘ. సెం. మీ. డి) 20 గ్రా./ఘ. సెం. మీ

96. రైతు ఎల్లప్పుడు తనతో ఉంచుకోవలసిన కమతం పద్దుల పుస్తకం ఏది? ( )

ఎ) దినచర్య పుస్తకం బి) దిగుబడుల పుస్తకం

సి) కూలీల ఖాతా పుస్తకం డి) విత్తనాల ఖాతా పుస్తకం

97. చెఱకులో బ్రిక్స్ రీడింగ్ ............ శాతం ఉన్నప్పుడు నరకాలి. ( )

ఎ) 15 బి) 16 సి) 18 డి) 19

98. మైకో ప్లాస్మాలు ఏ కణాలలో ఎక్కువగా వృద్ధి చెందుతాయి. ( )

ఎ) ఫ్లోయం బి) మైటోకాండ్రియా సి) కవచం డి) ప్లాస్మాడెస్మాటా

99. అవికల్ప పరాన్నజీవులకు ఉదాహరణ. ( )

ఎ) తుప్పు తెగులు బి) వడలు తెగులు సి) వేరుకుళ్ళు తెగులు డి) నానుడి తెగులు

100. పరిస్థానిక ఫలదీకరణం(ఇన్విట్రో ఫర్టిలైజేషన్) అనే పద్ధతిని కనుగొన్న శాస్త్రవేత్త. ( )

ఎ) యం. యస్. స్వామినాథన్ బి) మెండల్

సి) థియోఫ్రాస్టస్ డి) పంచానన్ మహేశ్వరి